జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
మంగళవారం | 18 | మార్చి | 2025 ◆ పేజీలు : 6

# ఉచిత ఆర్మీ శిక్షణ కోరకు దరఖాస్తు చేసుకోవాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష.



**పెద్దపల్లి ప్రతినిధి,(ప్రజా జ్యోతి), మార్చి-17:** అగ్నిపథ్ నోటిఫికేషన్ వెలువడిన సందర్భంగా ఆర్మీ ఉద్యోగం కొరకు సన్నద్ధ మయ్యే అభ్యర్థులకు ఉచిత శిక్షణ అందించేందుకు దరఖాస్తులు స్వీకరిస్తున్నామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉచిత శిక్షణ కోసం సెలక్షన్ ప్రక్రియలో భాగంగా అభ్యర్థులకు మెడికల్ టెస్ట్ ఫిజికల్ టెస్ట్ రాత పరీక్ష నిర్వహించి అర్హత పొందిన అభ్యర్థులకు భోజనం , వసతి తో ఉచిత శిక్షణ అందించడం జరుగుతుందని అన్నారు. అగ్నిపద్ రాత పరీక్షలో అర్హత పొందిన అభ్యర్థులకు ఈవెంట్స్ కోసం ఉచిత శిక్షణతో పాటు భోజన వసతి ఇవ్వడం జరుగుతుందని, ఈ అవకాశం కేవలం

మిగతా 2 లో...



- రైతుల కష్టాలను తెలుసుకోవాలి...
- తల్లిదండ్రులు సేంద్రియ కూరగాయలు కొనుగోలు చేసేలా అవగాహన కల్పించాలి...
- ఆర్గానిక్ పంట ఉత్పత్తులను ప్రోత్సహించాలి...
- కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి
- కరీంనగర్లో విద్యార్థులు ఏర్పాటు చేసిన మోడల్ కూరగాయల సంత ప్రారంభం..

# విద్యార్థులు బిజినెస్ స్కిల్స్ పెంపొందించుకోవాలి...

**కరీంనగర్ బ్యూరో, మార్చి 17, (ప్రజాజ్యోతి):** బిజినెస్ స్కిల్స్ మార్కెటింగ్ సరళిపై విద్యార్థులకు. సేంద్రియ కూరగాయల వల్ల లాభాలపై ప్రజలకు అవగాహన విద్యార్థులు విద్యారంగంలో చక్కగా రాణిస్తూనే వ్యాపార రంగంలోనూ నైపుణ్యాలను పెంపొందించుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పిలుపునిచ్చారు. మనం తినే ఆహారాన్ని అందిస్తున్న రైతుల కష్టనష్టాలను స్వయంగా తెలుసుకోవాలని సూచించారు. వారు ఎంతో కష్టపడితే మనకు పంట ఉత్పత్తులు అందుబాటులోకి వస్తున్నాయని పేర్కొన్నారు. సోమవారం కరీంనగర్లోని కాశ్మీర్ గడ్డ రైతు బజార్లో ప్రభుత్వ పాఠశాలల్లో పండించిన కూరగాయలతో విద్యార్థిని విద్యార్థులు ఏర్పాటుచేసిన మోడల్

మిగతా 2 లో...

# గ్రీవెన్స్ డే - బాధితుల సమస్యల పరిష్కారానికి చర్యలు జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్, ఐపీఎస్



**జగిత్యాల బ్యూరో, మార్చి 17, ప్రజాజ్యోతి:** జగిత్యాల జిల్లాలో ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో భాగంగా, సోమవారం రోజున జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్, ఐపీఎస్ జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 14 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి, వారి సమస్యలను పరిశీలించారు.ఈ సందర్భంగా సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడి, సమస్యల పూర్తి వివరాలను సమర్పించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ.. ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు.బాధితుల సమస్యలు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్ లైన్ లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.

# గుడుంబా స్థావరాలపై మెరుపుదాడులు

- 300 లీటర్ల బెల్లంపానకం ధ్వంసం
- ఎనిమిది లీటర్ల నాటు సారా స్వాధీనం
- ముగ్గురిని బైండోవర్ చేసిన ఎక్సైజ్ అధికారులు.



**ఎల్లారెడ్డిపేట, మార్చ్, 17, (ప్రజా జ్యోతి):** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం సేవాలాల్ తండా, మొరాపూర్, తెర్లుమద్ది, రామాపూర్ గ్రామాలలో ఎక్సైజ్ పోలీసులు గుడుంబా స్థావరాలపై మెరుపు దాడులు నిర్వహించారు. 300 లీటర్ల బెల్లంపానకాన్ని ధ్వంసం చేసి 8లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకున్నారు. ఈ దాడులలో ముగ్గురు వ్యక్తులను బైండోవర్ చేసినట్లు ఎక్సైజ్ సీఐ శ్రీనివాస్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అలాగే ఇందులో ఇద్దరు వ్యక్తులు బైండోవర్ ఉల్లంఘించినందుకు

మిగతా 2 లో...

# ఉద్యోగుల సేవలు అభినందనీయం

- టీజీవో డైరీ ఆవిష్కరణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి.



**కరీంనగర్ బ్యూరో, మార్చి 17, (ప్రజాజ్యోతి):** జిల్లాలో పలు ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలు అమలు చేయడంలో అన్ని కేటగిరీలకు చెందిన ఉద్యోగుల సేవలు అభినందనీయమని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.తిమ్మాపూర్ మండలం ఎల్.ఎం.డి కాలనీలోని సూపరింటెండెంట్ ఇంజనీర్, నీటిపారుదల సర్కిల్ కార్యాలయంలో తెలంగాణ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన డైరీ ఆవిష్కరణ కార్యక్రమానికి కలెక్టర్ హాజరయ్యారు.ఈ సందర్భంగా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ ఎన్నికలు నిర్వహించడం, సర్వే, ప్రభుత్వ పథకాల అమలు వంటి కీలకమైన బాధ్యతలను ఇక్కడి ఉద్యోగుల సహకారంతో విజయ వంతంగా పూర్తి చేసామని అన్నారు. ఏ ప్రభుత్వ కార్యక్రమాలైనా విజయవంతంగా

మిగతా 2 లో...

## ఉచిత ఆర్మీ శిక్షణ కోరకు దరఖాస్తు చేసుకోవాలి

(మొదటి పేజీ తరువాయి... )
పెద్దపల్లి జిల్లా యువకులకు మాత్రమే ఉంటుందని అన్నారు. అభ్యర్థులకు 01 అక్టోబర్ 2004 నుంచి 01 ఏప్రిల్ 2008 మధ్య జన్మించి ఉండాలని అన్నారు.ఆసక్తిగల యువకులు ఆన్ లైన్ లో అగ్ని పథ్ కు దరఖాస్తు చేసుకొని , దరఖాస్తు చేసుకున్న ఫారం తో నేరుగా జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి కార్యాలయంలో రిజిస్టర్ చేసుకోవాలని, వివరాలకు 9440167222,8333044460,9573688952 నెంబర్లలో సంప్రదిం చాలని ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## గుడుంబా స్థావరాలపై మెరుపుదాడులు



(మొదటి పేజీ తరువాయి... )
కేసు నమోదుచేసి చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ముస్తాబాద్ మండలంలోని కిరాణం షాపులపై దాడులు నిర్వహించగా అత్యధికంగా నిల్వఉన్న బెల్లాన్ని స్వాధీనం చేసుకున్నామని దుకాణ యజమానులను ముస్తాబాద్ తహసీల్దార్ ముందు బైండోవర్ చేస్తామని పేర్కొన్నారు. ఎవరైనా సరే చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడ్డ బైండోవర్ ను ఉల్లంఘించిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సిఐ పేర్కొన్నారు. ఈ దాడులలో డీటీఎఫ్ ఎక్సైజ్ ఎస్సై శైలజ, కరీంనగర్ ఎస్సై. ఎం.ఏ మజీద్, సిబ్బంది శంకర్, అమృత్ రెడ్డి, సుమన్, రాకేష్, రాజు, రాజేందర్, మల్లేష్, కిషోర్, వర్మ, మొగిలి, రవి, శ్రవణ్, వినయ్, పాల్గొన్నారు..

## ఉద్యోగుల సేవలు అభినందనీయం

(మొదటి పేజీ తరువాయి... )
అమలు చేయడంలో జిల్లా ఉద్యోగులు ముందు వరుసలో ఉంటారని తెలిపారు. ఉద్యోగులు సేవా దృక్పథంతో, అంకితభావంతో విధులు నిర్వహించాలని సూచించారు. ఎన్నికల విధుల్లో మహిళా ఉద్యోగుల సైతం రాత్రింబవళ్లు కష్టపడి పని చేశారని కొనియాడారు. ఉద్యోగుల సమస్యలు ఏమైనా ఉంటే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ నిర్దేశించిన పనిని పూర్తి చేయడంలో ఉద్యోగులు ముందు వరుసలో ఉన్నారని అన్నారు. ప్రభుత్వ పథకాల అమలును ఉద్యోగుల సహకారంతో విజయవంతంగా పూర్తి చేశామని తెలిపారు. ప్రభుత్వం పలు శాఖల్లో పోస్టులను భర్తీ చేసిందని, మొదటి తారీకు జీతాలు ఇస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. ఉద్యోగులు, ఉద్యోగ సంఘాల ప్రతినిధుల సహకారంతో జిల్లాను మరింత ముందుకు తీసుకెళ్తామని అన్నారు.అనంతరం తెలంగాణ ఉద్యోగుల సంఘం డైరీ ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ మారం జగదీశ్వర్, తెలంగాణ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఏలూరు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ఏ.సత్యనారాయణ, టీజీవోస్ జిల్లా అధ్యక్షులు మడిపల్లి కాళీ చరణ్, ప్రధాన కార్యదర్శి అడ్ల రవీందర్ రెడ్డి, టిఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర నాయకులు శ్యామ్, లక్ష్మణరావు పాల్గొన్నారు.

# విద్యార్థులు బిజినెస్ స్కిల్స్ పెంపొందించుకోవాలి...






(మొదటి పేజీ తరువాయి... )
వెజిటేబుల్ మార్కెట్ ను జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ కూరగాయల సంత జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో జన్య ఫౌండేషన్ సహకారంతో ఏర్పాటు చేశారు. జిల్లా కలెక్టర్ కూరగాయల స్టాళ్లను సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు. కూరగాయల విక్రయాలపై అనుసరించాల్సిన వ్యూహాలను వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ బిజినెస్ స్కిల్స్ ఉపయోగించి మార్కెట్లో అమ్మకాలు సాగిస్తే అద్భుతమైన ఫలితాలు సాధించవచ్చు అని పేర్కొన్నారు. దీంతోపాటు సేంద్రీయ పద్ధతుల వల్ల పండించిన కూరగాయల లాభాలను కూడా వినియోగదారులకు వివరించాలని సూచించారు. సేంద్రియ పద్ధతుల్లో పండించిన పంట ఉత్పత్తులు, కూరగాయలను ఎక్కువగా వాడుకునేలా తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని సూచించారు. అదేవిధంగా ఆర్గానిక్ పంట ఉత్పత్తులను ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాలని కలెక్టర్ పేర్కొన్నారు. విద్యార్థులు మంచి కాన్సెప్ట్ తో వ్యాపార రంగంలో ప్రతిభ కనపరుస్తున్నారని ఇది నవ శకానికి నాంది పలుకుతుందని, అన్ని రంగాల్లో విద్యార్థులు ప్రతిభను చూపాలని తమకు ఎవరు సాటి రారని నిరూపించాలని సూచించారు. విద్యార్థులు చదువుతోపాటు వ్యాపార రంగంలోనూ మెలకువలను నైపుణ్యాలను పెంపొందించుకుంటూ ముందుకెళ్తే జీవితంలో అత్యుత్తమంగా స్థిరపడతారని తెలిపారు. రాబోయే రోజుల్లో విద్యార్థులకు మరిన్ని కొత్త కొత్త కాన్సెప్ట్ లతో వినూత్నమైన కార్యక్రమాలను చేపడతామని వీటిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సేంద్రియ పద్ధతుల వల్ల పండించిన కూరగాయలు ఆరోగ్యానికి ఎంతో లాభదాయకమని, ప్రజలు తల్లిదండ్రులకు వీటి గురించి విస్తృతంగా అవగాహన కల్పించాలని విద్యార్థులను కలెక్టర్ కోరారు. జిల్లా కలెక్టర్ స్వయంగా తన డబ్బులతో కూరగాయలను విద్యార్థుల నుంచి కొనుగోలు చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి జనార్దన్ రావు, జిల్లా సైన్స్ అధికారి జైపాల్ రెడ్డి, కోఆర్డినేటర్స్ అశోక్ రెడ్డి, శ్రీనివాస్, జన్య ఫౌండేషన్ ఆపరేషన్ మేనేజర్ సురేందర్, విద్యాశాఖ అధికారులు, సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

- **కొత్త కాన్సెప్ట్ కు జిల్లా కలెక్టర్ శ్రీకారం**
- **ఆకట్టుకున్న మోడల్ విజిటేబుల్ మార్కెట్...**

కరీంనగర్లో కాశ్మీర్ గడ్డ రైతు బజార్ అంటే తెలియని వారు ఉండరు. చాలా ఫేమస్ మార్కెట్. ప్రజలు వినియోగదారుల రద్దీ కూడా విపరీతంగానే ఉంటుంది.. కరీంనగర్ నలుమూలల నుంచి ప్రజలంతా ఇక్కడికే వచ్చి కూరగాయలు, వివిధ సామాగ్రిని ఇక్కడే కొనుగోలు చేస్తుంటారు. ఇంతటి ప్రాధాన్యం కలిగిన రైతు బజార్ సోమవారం ఒక అరుదైన కార్యక్రమానికి వేదికగా నిలిచింది.. అదేంటంటే. సోమవారం ఉదయం ఇక్కడ ఒక వినూత్నమైన కొత్త కాన్సెప్ట్ తో కూరగాయల సంతను ఏర్పాటు చేశారు. ఈ కూరగాయల సంతను ఏర్పాటు చేసింది రైతులో గ్రామీణ ప్రాంత ప్రజలో కాదు, మరి ఇంకెవరు ఏర్పాటు చేశారు.ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న గ్రామీణ ప్రాంత విద్యార్థిని, విద్యార్థులు. మరి వీరెందుకు కూరగాయల ఏర్పాటు చేయాల్సిన అవసరం వచ్చింది అంటే. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి కొత్త కాన్సెప్ట్ తో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. జిల్లాలో ఎంపిక చేసిన 12 ప్రభుత్వ పాఠశాలల నుంచి 60 మంది విద్యార్థిని విద్యార్థులతో కరీంనగర్ లోని కాశ్మీర్ గడ్డ రైతు బజార్లో మోడల్ విజిటేబుల్ మార్కెట్ (కూరగాయల సంత) ను ఏర్పాటు చేయించారు. ఈ మార్కెట్ ను జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో జరిగిన ఫౌండేషన్ సహకారంతో ఏర్పాటు చేశారు. జిల్లాలోని కరీంనగర్ ధన్గర్ వాడి, ఆసిఫ్ నగర్, బూరుగుపల్లి, మానకొండూరు, నుస్తులాపూర్, కన్నాపూర్, నాగుల మల్యాల నగునూర్, జంగపల్లి, చెల్పూర్ కొత్తపల్లి, హుజురాబాద్ బాలుర బాలికల ప్రభుత్వ పాఠశాలల నుంచి దాదాపు 60 మంది విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులకు బిజినెస్ స్కిల్స్, మార్కెటింగ్ సరళి, కూరగాయల విక్రయం, కొనుగోలు, మెలకువలు, మార్కెట్ ను అంచనా వేయడం, వినియోగదారులను ఆకట్టుకునేలా వ్యవహరించడం, రైతులు పడుతున్న కష్టనష్టాలను తెలుసుకునేందుకు కలెక్టర్ వినూత్నంగా ఈ కార్యక్రమాన్ని ఎంచుకున్నారు. కూరగాయల సంతను జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కూరగాయలు విక్రయిస్తున్న విద్యార్థిని విద్యార్థులతో చాలాసేపు ముచ్చటించారు. కూరగాయల రేట్లు, డిస్కౌంట్ ఇస్తున్న వైనం, నగదుకు సంబంధించిన లెక్కలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల్లో బిజినెస్ స్కిల్స్ పెంపొందించేలా ప్రశ్నలు అడిగి సమాధానాలు రాబట్టారు. వ్యాపార రంగంలో నైపుణ్య అభివృద్ధి పెంపొందించుకుంటున్నారని కితాబు ఇచ్చారు. విద్యార్థులు సంతృప్తి కరంగా జవాబులు ఇవ్వడంతో కలెక్టర్ వారిని ప్రత్యేకంగా ప్రశంసించారు. కూరగాయల విక్రయం పై వినియోగదారులను ఆకట్టుకునే రీతిలో ఏమేం చర్యలు తీసుకోవాలో స్వయంగా కలెక్టర్ అవగాహన కల్పించారు. ప్రతి స్టాల్ ను సందర్శించి కూరగాయల రేట్లు వివిధ అంశాలను అడిగి తెలుసుకున్నారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి స్వయంగా తన డబ్బులతో కూరగాయలను విద్యార్థుల నుంచి కొనుగోలు చేశారు. అదేవిధంగా డి ఈ ఓ జనార్దన్ రావు, విద్యాశాఖ అధికారులు కూడా కూరగాయలను పర్చేజ్ చేశారు. అక్కడికి వచ్చిన కలెక్టరు అధికారులు ప్రజలను కట్టుకున్న రీతిలో విద్యార్థులు కూరగాయల అమ్మకాలు సాగించారు. సేంద్రియ పద్ధతులతో పాఠశాలల్లో పండించిన కూరగాయలపై ప్రజలందరికీ అవగాహన కల్పించాలని విద్యార్థులకు కలెక్టర్ సూచించారు ఎలాంటి రసాయన ఎరువులు వాడకుండా పండించామనే అంశాన్ని విస్తృతంగా ప్రచారం కల్పించాలని పేర్కొన్నారు. ఈ విధంగా పండించిన కూరగాయలు ఆరోగ్యానికి కూడా చాలా మంచివని ప్రజలకు సూచించాలని జిల్లా కలెక్టర్ కోరారు. ఒకవైపు విద్యార్థులకు బిజినెస్ స్కిల్స్, మార్కెటింగ్ సరళి, మరోవైపు ప్రజల సంపూర్ణ ఆరోగ్యానికి దోహదపడే సేంద్రీయ పద్ధతిలో పండించిన కూరగాయల విక్రయంపై విద్యార్థులతో మార్కెట్ ఏర్పాటు చేయించడం జిల్లాలోనే రికార్డు అయ్యింది.

# ప్రజావాణి దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి వేగంగా పరిష్కార మార్గం చూపాలి

- ప్రజావాణి ఫిర్యాదులు :253
- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



**కరీంనగర్ బ్యూరో, మార్చి 17, (ప్రజాజ్యోతి):** ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇస్తూ దరఖాస్తులను పెండింలో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిష్కార మార్గం చూపాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను అదనపు కలెక్టర్లతో కలిసి కలెక్టర్ స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 253 ఫిర్యాదులు, వినతులు వచ్చాయని వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్లు లక్ష్మి కిరణ్, ప్రఫుల్ దేశాయి, మున్సిపల్ కమిషనర్ చాహత్ భాజ్ పాయి, ఆర్డీఓలు రమేష్, మహేశ్వర్, వివిధ జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు నిర్దేశించుకోవాలి




**చొప్పదండి, మార్చి 17 (ప్రజా జ్యోతి):** విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు నిర్దేశించుకోవాలని, కష్టపడి చదివి పేరు, ప్రఖ్యాతులు తేవాలని వక్తలు ఆకాంక్షించారు. చొప్పదండి ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో సోమవారం పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ అలరించాయి. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వైద్యుల రాజిరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ నీరజ, మండల విద్యాధికారి దీక్షితుల శ్రీనివాస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

## ముస్లింల సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ కృషి



**గోదావరిఖని , మార్చి 17 (ప్రజా జ్యోతి ):** ముస్లింల సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని ఆ పార్టీ రామ గుండం మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ విభాగం అధ్యక్షులు ఎండి ఆసిఫ్ పాషా,మాజీ కార్పొరేటర్ ఎండి.ముస్తఫా అన్నారు. సోమవారం గోదావరిఖనిలోని ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశం లో వారు మాట్లాడారు.ముస్లిం సోదరుల కుటుంబాల వివాహ కార్యక్రమాల నిర్వహణ కోసం షాదీ ఖానా నిర్మాణాలకు రూ.2కోట్లు మంజూరు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,అందుకు కృషి చేసిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క,మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు,రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ కు కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం స్థానిక గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మంత్రి శ్రీధర్ బాబు,ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మైనార్టీ విభాగం నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన గాంధీనగర్ కాలనీ వాసులు



**సుల్తానాబాద్ మార్చి 17 (ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ గౌడ్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు, పెద్దపల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు అంతటి అన్నయ్య గౌడ్ చిత్రపటాలకు సోమవారం గాంధీనగర్ లోని గాంధీనగర్ విగ్రహం వద్ద గాంధీనగర్ కాలనీవాసులు వారి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా రిటైర్డ్ హెడ్మాస్టర్ అల్లం సత్యనారాయణ, మాజీ ఎంపీటీసీ పల్ల సురేష్, బ్రహ్మశ్రీ వేద పండితులు చిలుమోజు వీరాచారి తదితరులు మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా గాంధీనగర్ లోనే సర్వే నంబర్ 909ఆ, 901/1, 902/2 సర్వే నంబర్లు రిజిస్ట్రేషన్ కాక గాంధీనగర్ గృహ యజమానులు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వారి యొక్క ఆర్థిక పరిస్థితులు అనుకూలంగా లేక ఇండ్లు అమ్ముకుందామన్నా కూడా అమ్ముకోలేని పరిస్థితిలో గృహ యజమానులు నాన్న ఇబ్బందులు ఎదుర్కొన్నారు. గాంధీనగర్ ఇళ్ల స్థలాలు, గృహాల రిజిస్ట్రేషన్ పరిస్థితిని జిల్లా గ్రంధాలయ సంస్థ అధ్యక్షుడు అంతటి అన్నయ్య గౌడ్ , మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ గౌడ్, పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు దృష్టికి తీసుకెళ్లి గాంధీనగర్ యొక్క రిజిస్ట్రేషన్ నంబర్లు రిజిస్ట్రేషన్ అయ్యే విధంగా ఎంతో కృషి చేశారు. గాంధీనగర్ ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం అన్నయ్య గౌడ్ సర్వే నంబర్లను రిజిస్ట్రేషన్ అయ్యే విధంగా తినలేని కృషి చేశాడు. సంద ర్భంగా గాంధీ నగర్ కాలనీ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

## చలివేంద్రాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

- సుందరగిరిలో చలివేంద్రాన్ని ప్రారంభించిన బీజేపీ నాయకులు.




**చిగురుమామిడి మార్చి 17 (ప్రజా జ్యోతి):** వేసవిలో ఎండలు రోజురోజుకు ఎక్కువగా అవుతుండడంతో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,ప్రముఖ సామాజికవేత్త,వృక్ష ప్రసాద దాత జన్నపురెడ్డి సురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జెఎస్ఆర్ అన్న చలివేంద్రాన్ని ప్రయాణికులు,ప్రజలు, బాటసారులు సద్వినియోగం చేసుకోవాలని బిజెపి నాయకులు తెలిపారు.సోమవారం హుస్నాబాద్ నియోజకవర్గంలోని చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జెఎస్ఆర్ జన్నపురెడ్డి సురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలి వేంద్రాన్ని బీజేపీ నాయకులు, కార్యకర్తలు ప్రారంభించారు.ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ వేసవి లో ప్రజల దాహార్తి నీ తీర్చేందుకు జెఎస్ఆర్ సుందరగిరి గ్రామంలో వరుసగా నాల్గవ సంవత్సరం చలివేంద్రము కేంద్రాన్ని ఏర్పాటు చేయడం సంతోషకరం అని అన్నారు.ఈ చలివేంద్రము ద్వారా చల్లటి స్వచ్ఛమైన మినరల్ వాటర్ ఉచితంగా అందిస్తున్నారని,ప్రజలు,బాటసారులు,ప్రయాణికులు చలి వెంద్రాన్ని ఉపయోగించుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు వెంకటేష్,రమేష్,శరత్ కు మార్, మామిడి రమేష్,దినేష్, వెంకటేశ్వర్లు,శ్రీనివాస్,రెడ్డి,ర జనీకాంత్,అ జయ్, వరుణ్,రాహుల్,సాయి,అజయ్,తిరుపతి,మధు,సూర్యం తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్యం సక్రమంగా ఉంటేనే వ్యాధులు దూరం

- కమిషనర్ సమ్మయ్య

**హుజురాబాద్ రూరల్ మార్చి 17 ( ప్రజా జ్యోతి):** హుజురాబాద్ మున్సిపల్ పరిధిలో పారిశుధ్యం, పరిశుభ్రత సక్రమంగా ఉంటేనే వ్యాధులు దూరం అవుతాయని హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్ కేంసారపు సమ్మయ్య అన్నారు. సోమవారం హుజురాబాద్ పట్టణంలోని 22వ వార్డులో స్వచ్ఛ సర్వేక్షన్ – 2025 కార్యక్రమం కింద పారిశుధ్యం పై వార్డు ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలోని ప్రజలు చెత్తను రోడ్ల పై వేయకుండా పరిసరాల పరిశుభ్రతను కాపాడాలని, చెత్తను సిబ్బందికి అందించాలని అన్నారు. మున్సిపల్ అందించే తడి, పొడి చెత్త డబ్బాలను ఉపయోగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు పైళ్ళ వెంకట్ రెడ్డి, సామాజిక సహాయకర్త, సేవ్ ద ట్రీ అధ్యక్షులు వర్దినేని రవీందర్ రావు, సానిటరీ ఇన్స్పెక్టర్ యం. కిషన్ రావు, సానిటరీ జవాన్ రొంటాల సుధీర్, మెప్మా సిఎల్ఆర్పి, ఆర్పి జె. రమాదేవి, వార్డు ప్రజలు, పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొన్నారు.



## ఎస్సారెస్పీ కాల్వలను పరిశీలించిన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గాజనవేన సదయ్య



**కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి మార్చి 17:** కాల్వ శ్రీరాంపూర్ మండలానికి ఎస్సార్ ఎస్పీ కాల్వల ద్వారా నీరు అందించాలని ఉద్దేశంతో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గా జన వే న సదయ్య ఆధ్వర్యంలో పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు ఆదేశాలతో సోమవారం రోజున ఎస్సారెస్పీ కాలువలను పరిశీలించారు ఈయన వెంట కాల్వ శ్రీరాంపూర్ మాజీ సర్పంచ్ మాదాసి సతీష్ సునీల్ రావు తదితరులు ఉన్నారు

# అర్జీల పరిష్కారం సత్వరమే పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**పెద్దపల్లి ప్రతినిధి,( ప్రజా జ్యోతి), మార్చి 17:** అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో



అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు.ఎలిగేడు మండలానికి చెందిన ఎం. అంజమ్మ. సుల్తాన్ పూర్ గ్రామ శివారులో తన తండ్రికి 10 గుంటల వ్యవసాయ భూమి ఉందని, తన తండ్రి మరణించినందున ఆ భూమిని ధరణి లో తన పేరు పై చేర్చి పట్టా పాస్ పుస్తకం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహసిల్దార్ ఎలిగేడు కు రాస్తూ విచారణ చేసి అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.అంతర్గాం మండలం ఎల్లంపల్లి గ్రామానికి చెందిన ఏ.శంకరవ్వ తమ గ్రామంలో ప్రాజెక్టు కింద ముంపుకు గురైందని, ఆడపిల్లల కూలి వేతనం (ఆర్&ఆర్) ప్యాకేజ్ ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు

## ప్రణవ్ ను కలిసిన దళిత బంధు లబ్ధిదారులు



**హుజురాబాద్ రూరల్ ,మార్చి 17 ( ప్రజా జ్యోతి ):** హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాబు ను సోమవారం హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో దళిత బంధు లబ్ధిదారులు కలిసి దళిత బంధు రెండో విడత నిధుల మంజూరుకై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలాంటి ఆంక్షలు లేకుండా సిఎం రేవంత్ రెడ్డి, మంత్రులతో మాట్లాడి నిధుల విడుదలకు కృషి చేశామని, గతంలో జరిగిన అవకతవకలకు ఎలాంటి అవకాశం లేకుండా పకడ్బందీగా అమలు చేస్తున్నామని, దళారి వ్యవస్థకు అవకాశం లేకుండా అమలు చేస్తున్నామని, దీనిపై ఇప్పటికే సంబధిత అధికారులకు సూచనలు చేశామని తెలిపారు. దీంట్లో భాగంగా డైరీ ఫార్మ్ యూనిట్ లబ్దిదారులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు.

## ఆశా వర్కర్ల ఆందోళన



**హుజురాబాద్ రూరల్,మార్చి 17 ( ప్రజా జ్యోతి):** తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సోమవారం హుజురాబాద్ పట్టణంలో తహశీ ల్దార్ కార్యాలయం ముందు ఆశా వర్కర్లు ఆందోళన చేశారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయంలో నాయబ్ తహశీల్దార్ నవాజ్ కు వినతి పత్రం అందజేశారు. ప్రభుత్వం తమ సమస్యలను పరిష్కరించడంలో జాప్యం చేస్తుందని, ఉద్యోగ భద్రత కల్పించాలని వారు కోరారు. ఈ ఆందోళన కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కొప్పుల శంకర్, జిల్లా కమిటి సభ్యులు కదిరే రమేష్, తాడూరి పుష్ప, పుష్పలత, సుజాత, జంగా రమ, ఎస్. భాగ్య, శారద, శోభ, స్వరూప, సునీత తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సి వర్గీకరణ పై సిఎం ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి



**హుజురాబాద్ రూరల్ ,మార్చి 17 ( ప్రజా జ్యోతి):** వర్గీకరణ పై సిఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు రుద్రారపు రాంచంద్రం అన్నారు. సోమవారం హుజురాబాద్ లో తహశీల్దార్ కార్యాలయం ముందు వర్గీకరణకు మద్దతుగా జరుగుతున్న రిలే దీక్షలు ఆరవ రోజుకు చేరాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుప్రీంకోర్టు తీర్పు అనుసరించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్ని ఉద్యోగాల్లో వర్గీకరణను అమలు చేస్తానని అసెంబ్లీ లో ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని అన్నారు. అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి ఇచ్చిన మాటను నిలబెట్టుకొని మాదిగలకు న్యాయం చేయాలని కోరారు. వర్గీకరణ చట్టం వచ్చేంత వరకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వర్గీకరణ ఉద్యమం జరుగుతుందని అన్నారు. ఈ దీక్షలో ఎంఎస్పి జిల్లా అధ్యక్షుడు తునికి వసంత్, కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి, రాష్ట్ర నాయకులు సొల్లు బాబు, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు తునికి సమ్మయ్య, బొరగాల సారయ్య, ఎర్ర శ్రీధర్, మహమ్మద్ రఫీ, అందాసి నారాయణ, ఎర్ర రాజ్ కుమార్, బుడగ జంగాల నాయకుడు సిరిపాటి వేణు, మొలుగు శ్రీనివాస్, ఎంఈఫ్ నాయకులు వేల్పుల భాస్కర్, దేవునూరి రవీందర్, కుమ్మరి అనిల్, లంకదాసరి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## గురుకులాల్లో ప్రవేశాలకు కామన్ ఎంట్రన్స్ టెస్ట్ కు దరఖాస్తులు ఆహ్వానం

- బీసి గురుకులాల జిల్లా కో ఆర్డినేటర్ మణి దీప్తి
- మార్చి 31, 2025 గడువులోగా దరఖాస్తు చేసుకోవాలి
- ఏప్రిల్ 20న ప్రవేశ పరీక్ష నిర్వహణ

**పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), మార్చి -17:** గురుకులాల్లో ప్రవేశాలకు కామన్ ఎంట్రన్స్ టెస్ట్ దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని , మార్చి 31, 2025 గడువు లోగా దరఖాస్తు చేసుకోవాలని బీసి గురుకులాల జిల్లా కో ఆర్డినేటర్ మణి దీప్తి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మహాత్మ జ్యోతిబాపూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల విద్యాలయ సంస్థ ఆధ్వర్యంలో నడిచే బీసీ బాలికల బాలుర పాఠశాలల్లో 2025-26 విద్యా సంవత్సరానికి గాను 6,7,8,9 (ఇంగ్లీష్ మీడియం) తరగతులలో ఖాళీ సీట్లలో ప్రవేశం కొరకు దరఖాస్తులు ఆహ్వానించి నట్లు తెలిపారు. ఆసక్తి గలవారు మార్చి 31 లోపు కుల సర్టిఫికెట్ ఆదాయ సర్టిఫికెట్, ఆధార్ కార్డు బర్త్ సర్టిఫికెట్ ఫోటోతో దరఖాస్తు చేసుకోవాలని, ప్రవేశ పరీక్ష ఏప్రిల్ 20న ఉంటుందని, వివరాలకు https://mgtbcadmissions.org ను పరిశీలించాలని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## బిజిగిరి షరీఫ్ దర్గాను సందర్శించిన సబ్బని వెంకట్



**జమ్మికుంట,మార్చి17 ( ప్రజాజ్యోతి ):** హుజరాబాద్ నియోజకవర్గం పర్యటనలో భాగంగాజమ్మికుంట మండలంలో అత్యంత ప్రసిద్ధిగాంచిన బిజిగిరి షరీఫ్ లోని హజ్రత్ సయ్యద్ ఇంకెషావలి అలీ దర్గా ను సామాజికవేత్త జన్వాక్ట్ కంపెనీ వైస్ చైర్మన్ సబ్బని వెంకట్ సందర్శించారు. ఈ సందర్భంగా దర్గా కమిటీ ఘన స్వాగతం పలికి మత గురువు మహమ్మద్ యాసిన్ తో ప్రత్యేకమైన ఫాతిహా ఖానీ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు..అనంతరం దర్గా కమిటీ అభివృద్ధి కొరకు పలు పనులను సబ్బని వెంకట్ దృష్టికి తీసుకురాగా తక్షణమే స్పందించి 50 బస్తాల సిమెంటును అందజేశారు. భవిష్యత్తులో బిజిగిరి షరీఫ్ దర్గా అభివృద్ధి కొరకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అధ్యక్షులు మహ్మద్ ఇక్బాల్ ఆధ్వర్యంలో సబ్బని వెంకట్ ను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన వెంట బిజిగిరి షరీఫ్ గ్రామ ప్రజలు, ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు...

## ధాన్యం వేలం డబ్బులను మిల్లర్లు జమ చేయాలి

- అదనపు కలెక్టర్ డి.వేణు





**పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజాజ్యోతి), మార్చి 17:** 2022-23 యాసంగి ధాన్యం వేలం సోమ్ము ప్రభుత్వానికి సకాలంలో జమ చేయాలని అదనపు కలెక్టర్ డి.వేణు రైస్ మిల్లర్లను ఆదేశించారు. సోమవారం అదనపు కలెక్టర్ డి.వేణు సమీకృత జిల్లా కలెక్టరేట్ లో తన చాంబర్ లో. ధాన్యం సోమ్ము జమ పై రైస్ మిల్లర్లు, సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ, 2022-23 యాసంగి ధాన్యం పంటను ప్రభుత్వం వేలం వేసిందని, ధాన్యాన్ని దక్కించుకున్న రైస్ మిల్లర్లు ప్రభుత్వానికి వేలం సొమ్ము పూర్తిస్థాయిలో చెల్లించాల్సి ఉంటుందని అదనపు కలెక్టర్ తెలిపారు.ప్రభుత్వం పలుమార్లు గడువు పొడిగించినప్పటికీ రైస్ మిల్లర్లు కొంతమంది దాన్యం జమ చేయడం లేదని, ప్రభుత్వం అందించిన గడువులోగా కొనుగోలు చేసిన దాన్యానికి సరిపడా నిధులను తప్పనిసరిగా జమ చేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో డీఎస్ఓ రాజేందర్, బియ్యం సివిల్ సప్లై శ్రీకాంత్, రైస్ మిల్లర్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ పరీక్షలకు 96.4 శాతం విద్యార్థులు హాజరు

- ఇంటర్మీడియట్ జిల్లా అధికారి కల్పన

**పెద్దపల్లి ప్రతినిధి,( ప్రజాజ్యోతి), మార్చి-17 :** సోమవారం జిల్లాలో జరిగిన ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షకు 96.4 శాతం విద్యార్థులు హాజరు కావడం జరిగిందని ఇంటర్మీడియట్ జిల్లా అధికారి కల్పన సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇంటర్ మొదటి సంవత్సరం ఫిజిక్స్ / ఎక్నామిక్స్ పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని, ఈ పరీక్షకు (5500) మంది హాజరు కావాల్సి ఉండగా, (5304)మంది హాజరు కాగా,(196) మంది విద్యార్థులు గైర్హాజరు అయ్యారని, ఈ రోజు 96.4 శాతం హాజరు నమోదు కావడం జరిగిందని, ఈ రోజు పరీక్ష ప్రశాంతంగా జరిగిందని ఇంటర్మీడియేట్ జిల్లా అధికారి కల్పన ఆ ప్రకటనలో తెలిపారు

# ఆశ వర్కర్లకు వేతనం 18వేలకు పెంచాలని MRO కి వినతి



**జమ్మికుంట, మార్చి 17, ( ప్రజా జ్యోతి):** అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో రాష్ట్ర ప్రభుత్వం ఆశ వర్కర్లకు రూ.18,000 ఫిక్సిడ్ వేతనం నిర్ణయించాలని జమ్మికుంట తహశీల్దార్ కి వినతి పత్రాన్ని అందజేశారు.. ఆశ వర్కర్లకు ప్రమోషన్, పిఎఫ్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత తదితర సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ఆశా వర్కర్లకు ఫిక్స్డ్ వేతనం రూ.18, 000/-లు ఇవ్వాలని, ఇతర సమస్యలు పరిష్కరించాలని కోరుతూ 2023 సెప్టెంబర్ 25 నుండి అక్టోబర్ 9 వరకు రాష్ట్రవ్యాప్తంగా 15 రోజులు ఆశా వర్కర్లు రాష్ట్రంలో నిరవధిక సమ్మె చేశామని, సమ్మె సందర్భంగా అక్టోబర్9న హైదరాబాద్, కోఠి కమీషనర్ ఆఫీస్ ముందు వేలాది మంది ఆశా వర్కర్లతో ధర్నా నిర్వహించాగా ఆనాటి హెల్త్ డైరెక్టర్ శ్రీనివాసరావు ఆశా యూనియన్ (సిఐటియు) రాష్ట్ర కమిటీతో చర్చలు జరిపారు. కొన్ని నిర్దిష్టమైన హామీలు ఇచ్చారు.ఆశా వర్కర్ల సమస్యల పరిష్కారం కోసం ఐఏఎస్ ఆఫీసర్ ఆధ్వర్యంలో కమిటీ వేస్తామని వేసిన కమిటీ ఆశాల సమస్యలను పరిశీలించి ప్రభుత్వానికి తగిన ప్రతిపాదనలు పంపే విధంగా చర్యలు తీసుకుంటామని హామీనిచ్చారు. డైరెక్టర్ హామీ ప్రకారం అక్టోబర్ 9న ఆశా వర్కర్లు నిరవధిక సమ్మెను విరమించారు. వీటితో పాటు అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం తన మేనిఫెస్టోలో ఆశా వర్కర్లకు వేతనాలు పెంచుతామని, ఉద్యోగ భద్రత కల్పిస్తామని హామీనిచ్చింది. 2024 ఫిబ్రవరి 9న, జూలై 30న, డిసెంబర్ 10న ఆరోగ్య శాఖ కమీషనర్ ఆఫీస్ ముందు ఆశాల ధర్నా, చర్చల సందర్భంగా కమీషనర్ స్పందిస్తూ రూ.50 లక్షల ఇన్సూరెన్స్ ఇస్తామని, ఇతర ఖర్చులు రూ.50 వేలు ఇస్తామని, రిటైర్మెంట్ బెనిఫిట్స్, సెలవులు ఇస్తామని, టార్గెట్స్ రద్దు చేస్తామని నిర్దిష్టమైన హామీలు ఇచ్చారు. ఇతర సమస్యల పైన ప్రభుత్వంతో మాట్లాడి పరిష్కారం కోసం కృషి చేస్తామని తెలియజేశారు. కానీ నేటికీ రాష్ట్ర ప్రభుత్వం పరిష్కారం చేయలేదు.ఈ సమస్యలు పరిష్కారం చేయాలని అసెంబ్లీ ఎన్నికల నాటి నుండి నేటి వరకు ఈ సంవత్సర కాలంలో మంత్రులకు, ఎంఎల్ఎలకు, ఉన్నతాధికారులకు ఆశాలు అనేక విజ్ఞప్తులు చేసిన ఫలితమే లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా హామీలు పరిష్కారం చేయాలని కోరారు.

## బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలుగా ఆలేటి సుశీల



**హుజురాబాద్ రూరల్,మార్చి 17 ( ప్రజా జ్యోతి):** హుజురాబాద్ పట్టణానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకురాలు ఆలేటి సుశీలను హుజురాబాద్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలిగా నియమితులయ్యారు. సోమవారం హుజురాబాద్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్ బాబు జిల్లా మహిళా కాంగ్రెస్ కమిటి అధ్యక్షురాలు కర్ర సత్య ప్రసన్నా రెడ్డి నియమించిన ఉత్తర్వులను ఆమెకు అందజేశారు. ఈ సందర్భంగా ప్రణవ్ బాబు మాట్లాడుతూ హుజురాబాద్ లో కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగాన్ని మరింత బలోపేతం చేయడానికి కృషి చేయాలని అన్నారు. పార్టీ కోసం కృషి చేసే వారికి ఆలస్యంగా అయినా పదవులు వస్తాయని, ప్రతి ఒక్కరికి చేసిన కృషికి తగిన గుర్తింపు లభిస్తుందని ఆయన అన్నారు. అనంతరం సుశీల మాట్లాడుతూ తనపై నమ్మకంతో తనకు పదవి రావడానికి సహకరించిన ప్రణవ్ బాబుకు, జిల్లా మహిళా కాంగ్రెస్ నాయకులకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా సంకటహర చతుర్థి పూజలు



**కరీంనగర్ టౌన్,మార్చి 17,(ప్రజాజ్యోతి:** సంకటహర చతుర్థి సందర్భంగా సోమవారం కరీంనగర్ మండలం నగునూర్లోని పరివార సమేత దుర్గాభవానీ దేవాలయంలోని లక్ష్మీగణపతికి ఆలయ ధర్మాధికారి పురాణం మహేశ్వర శర్మ ఆధ్వర్యంలో ఘన పూజలు జరిగాయి. స్వామి వారలకు విశేష అభిషేకం, ఫలపంచామృతాభిషేకం, విశేష హారతి పూజ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ పూజల్లో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు కంటి అద్దాల పంపిణీ



**ఇల్లందకుంట,మార్చి17( ప్రజాజ్యోతి ) :** ఇల్లందకుంట మండలంలోని టేకుర్తి మోడల్ స్కూల్ తో పాటు శ్రీరాములపల్లి కస్తూరిబా బాలికల పాఠశాలలో కంటి సమస్య ఉన్న విద్యార్థులకు హుజురాబాద్ డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ చందు ఇల్లందకుంట మండల విద్యాధికారి రాములు నాయక్ ఆధ్వర్యంలో కళ్ళ అద్దాల పంపిణీ చేశారు.. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వైద్య ఆరోగ్యశాఖ లో ఆర్ బి ఎస్ కే తరపున కొన్ని రోజుల క్రితం విద్యార్థులకు కంటి పరీక్ష చేసి సమస్య ఉన్న విద్యార్థులకు కంటి అద్దాలు పంపిణీ చేశారు.. ఈ సందర్భంగా డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ చందు స్కూల్ పిల్లల్లో కలిగే కంటి చూపు సమస్యలపై పూర్తి అవగాహన కల్పించారు...పోషకాహార లోపంతో కూడా కంటి సమస్యలు, అతిగా మొబైల్, టీవీ చూడడం వల్ల కంటి సమస్య ఏర్పడే ప్రమాదం ఉందని పాఠశాల విద్యార్థులకు వివరించారు... ఈ కార్యక్రమంలో ఇల్లందకుంట మెడికల్ ఆఫీసర్ డాక్టర్ తులసీదాస్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు,ఆర్ బి ఎస్ కె డాక్టర్ మొగిలి, సీతంపేట డాక్టర్ కళ్యాణ్, ఆర్ బి ఎస్ కే ఫార్మసిస్టు ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రభుత్వ పాఠశాల వార్షికోత్సవము

- ముఖ్యఅతిథిగా హాజరైన మండల విద్యాధికారి రాములు




**ఇల్లందకుంట,మార్చి17 (ప్రజాజ్యోతి ):** ఇల్లందకుంట మండల్ కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.. ముఖ్యఅతిథిగా ఇల్లందకుంట మండల విద్యాధికారి కె. రాములు హాజరయ్యి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమం ప్రారంభించారు..ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు జయప్రకాష్ మాట్లాడుతూ రెండు సంవత్సరాలుగా పిఎం శ్రీ పాఠశాలగా ఎంపికైనందుకు చాలా సంతోషంగా ఉందని ఈ సంవత్సరం సైన్స్ ల్యాబ్ 13 లక్షల వ్యయంతో నిర్మించామని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలచే 10 కంప్యూటర్లు, 25 ట్యాబులను వచ్చాయని తెలిపారు.. పీఎం శ్రీ పాఠశాలలో భాగంగా పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులచే ఎక్స్పోజర్ విసిట్ లో భాగంగా రామప్ప వేయి స్తంభాల గుడి వరంగల్ కిల రీజినల్ సైన్స్ సెంటర్ కాకతీయ జూపార్క్ సందర్శించామని అన్నారు..., ఫీల్డ్ ట్రిప్ లో భాగంగా జమ్మికుంట లోని ప్రకాశం కృషి విజ్ఞాన్ వ్యవసాయ కేంద్రం వావిలాల లోని ఖాదీ గ్రామోద్యోగ కాదిబండార్ సందర్శించామని అన్నారు.. ముఖ్యఅతిథి ఇల్లందకుంట మండల విద్యాధికారి కె. రాములు మాట్లాడుతూ మండల కేంద్రంలోని ఇల్లందకుంట పాఠశాల విద్యార్థులలో అత్యధిక విద్యార్థులచే కొనసాగుతుందని విద్యాసామర్థ్యాలతో ప్రథమ స్థానంలో ఉందని అభినందించారు.. గత సంవత్సరం వలె పదవ తరగతి ఫలితాలలో 100% ఉత్తీర్ణత సాధించి మరోసారి పాఠశాల కీర్తిని పెంచాలని విద్యార్థులకు సూచించారు.. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సిహెచ్. వేణు, శంకర్, కే సత్యనారాయణ, అన్నపూర్ణ, రాధికారానీ, కౌసల్య, సురేష్, మనోహర్ రెడ్డి, రామకృష్ణ ,సుధాకర్, లక్ష్మణాచారి, విద్యార్థులు పాల్గొన్నారు..

## పాత్రికేయునీ కుటుంబాన్ని పరామర్శించిన సబ్బని వెంకట్



**జమ్మికుంట , మార్చి 17 ( ప్రజాజ్యోతి):** తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ కరీంనగర్ జిల్లా సహాయ కార్యదర్శి దొడ్డ రాజేంద్రప్రసాద్ తండ్రి దొడ్డే నరసయ్య ఇటీవల మృతి చెందారు. సోమవారం సామాజికవేత్త, జెన్యాక్స్ కంపెనీ వైస్ ప్రెసిడెంట్ సబ్బని వెంకట్ హాజరై నర్సయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారి కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

## సీతారాముల కళ్యాణం ఉత్సవాలు ఘనంగా జరుపుకోవాలి



**హుజురాబాద్ రూరల్, మార్చి 17 ( ప్రజా జ్యోతి ) :** హిందువుల ఆరాధ్య దైవమైన సీతారాముల కళ్యాణాన్ని హుజురాబాద్ డివిజన్ లో గ్రామ గ్రామాన భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని విశ్వ హిందూ పరిషత్ హుజురాబాద్ మండల అధ్యక్షుడు కంకణాల రమేష్ రెడ్డి అన్నారు. సోమవారం హుజురాబాద్ మండలం కనుకులగిద్ద గ్రామంలో విహెచ్పి ముఖ్య నాయకులతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం పురస్కరించుకొని ప్రతి గ్రామంలోని రామోత్సవాలు జరపాలని, ప్రతి ఇంటిపై కాషాయ ధ్వజం ఎగరవేయాలనే లక్ష్యం పెట్టుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో విశ్వహిందూ పరిషత్ మండల కార్యదర్శి భాషబోయిన చంద్రయ్య, సుధాకర్ రెడ్డి, రావుల సురేష్, కిషన్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సెయింట్ జార్జ్ నినోస్ లో గ్రాడ్యుయేట్ వేడుకలు

**కరీంనగర్ టౌన్,మార్చి 17,ప్రజాజ్యోతి:** కరీంనగర్ కొత్తపల్లి లోని సెయింట్ జార్జ్ ఇంటర్నేషనల్ పాఠశాల సీబీఎస్ఈ లో సెయింట్ జార్జ్ నినోస్ రేకుర్తి,విద్యానగర్, తీగలగుట్టపల్లి బ్రాంచుల యొక్క విద్యార్థుల గ్రాడ్యుయేషన్ డేను సోమవారం ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కరీంనగర్ జిల్లా లైబ్రరీ చైర్మన్ సత్తు మల్లేశం,సెయింట్ జార్జ్, ప్యారడైజ్ విద్యాసంస్థల చైర్మన్ డా.పి.ఫాతిమా రెడ్డిలు హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. వారు మాట్లాడుతూ వారు ఆధునిక సాంకేతిక కాలంలో విద్యార్థుల ఎదుగుదలకు ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రుల సహకారం తప్పనిసరిగా ఉండాలని, తల్లిదండ్రులు తమ పిల్లలని నిత్యం గమనిస్తూ ఉండాలని సూచించి కిండర్ గార్డెన్-2 విద్యార్థులకు గ్రాడ్యుయేట్ సర్టిఫికెట్లు ప్రధానం చేశారు,ఈ కార్యక్రమంలో ఇన్చార్జిలు సంగీత, సంధ్య, స్వప్న విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# జమ్మికుంట నుండి హైదరాబాద్ కు బస్సు పునరుద్ధించండి

- సిపిఎం పార్టీ మండల సహాయ కార్యదర్శి వడ్లూరి కిషోర్



**జమ్మికుంట, మార్చి17( ప్రజాజ్యోతి ):** జమ్మికుంట పట్టణం నుండి హైదరాబాద్ కు బస్సు పునరుద్ధించాలని డిపో కార్యాలయంలో డిపో మేనేజర్ రవీంద్రనాథ్ కి వినతిన్ని సిపిఎం మండల సహాయ కార్యదర్శి వడ్లూరి కిషోర్ అందజేశారు... అనంతరం కిషోర్ మాట్లాడుతూ ... జమ్మికుంట పట్టణం నుండి జమ్మికుంట చుట్టుపక్కల గ్రామాల నుండి వేలాదిమంది ప్రజలు వివిధ అవసరాల కోసం ఆసుపత్రుల కోసం నిత్యం హైదరాబాద్ కు వెళ్తున్నారని అన్నారు. గతంలో ముద్దసాని దామోదర్ రెడ్డి హయాంలో చుట్టుపక్కల గ్రామాల నుండి కూడా బస్సు సౌకర్యం హైదరాబాదుకు ఉండేదని గత రెండు మూడు సంవత్సరాల నుండి బస్సు సౌకర్యం లేక ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని పేర్కొన్నారు. రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ జమ్మికుంట పర్యటన సందర్భంగా హామీ ఇచ్చారని ఇచ్చి ఆరు నెలలు అవుతున్న ఇంతవరకు బస్సు పునరుద్ధించలేదని అన్నారు ఇప్పటికైనా ప్రజల సౌకర్యార్థం జమ్మికుంట పట్టణం నుండి హైదరాబాద్ కు బస్సు సౌకర్యం కల్పించాలని లేనియెడల సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు కే రమేష్ , అరవింద్, లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

# హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ గా ఎంపికైన సిరిసేడు యువకుడు

- రాష్ట్ర స్థాయిలో 35వ ర్యాంక్ సాధించిన పరుశురాం
- అభినందించిన గ్రామస్తులు



**జమ్మికుంట, మార్చి17( ప్రజాజ్యోతి :** టీజీపీఎస్సీ నిర్వహించిన తెలంగాణ హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ ఫలితాలను సోమవారం విడుదల చేయగా ఇల్లందకుంట మండలంలోని సిరిసేడు గ్రామానికి చెందిన బీనవేని పరుశురాం రాష్ట్ర స్థాయిలో 35వ ర్యాంక్ సాధించి ప్రభుత్వ ఉద్యోగంకి ఎంపికైయ్యాడు..రైతు కుటుంబానికి చెందిన బీనవేని లక్ష్మీ – కోమురయ్య దంపతుల చిన్న కుమారుడు బీనవేని పరుశురాం కాగా చిన్నతనంలోనే తండ్రి అకాల మరణం చెందగా చిన్ననాటి నుండి కష్టపడి చదువుకుంటున్న క్రమంలో కుటుంబ ఆర్థిక ఇబ్బందుల కారణంగా చదువు మధ్యలో మానేసి మళ్ళీ కష్టపడి విద్యాభ్యాసం కొనసాగించి 2024 లో విడుదల చేసిన పోలీస్ రిక్రూమెంట్ లో కానిస్టేబుల్ గా ఉద్యోగం సాధించినప్పటికీ దానిపై ఆసక్తి లేకపోవడంతో ఇతర ప్రభుత్వ ఉద్యోగాలు రాసిన ఫలితాల కోసం చూస్తున్న క్రమంలో తెలంగాణ హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ ఫలితాలలో రాష్ట్రస్థాయిలో 35వ ర్యాంకు సాధించి ప్రభుత్వ ఉద్యోగానికి ఎంపికయ్యాడు.. ప్రస్తుతం పరుశారామ్ కాకతీయ విశ్వవిద్యాలయంలో పొలిటికల్ సైన్స్ లో పరిశోధక విద్యార్థి గా విద్యను అభ్యసిస్తున్నాడు.. చిన్నతనంలోనే రెండు ఉద్యోగాలని సాధించి మిగతా యువతకు మార్గదర్శకంగా నిలిచిన పరుశురాం ని గ్రామస్తులు విద్యాభిమానులు అభినందించారు.

## పదవి విరమణ పొందుతున్న హోం గార్డ్ రాములుకి
# జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆత్మీయ వీడ్కోలు



**జగిత్యాల,మార్చి 17, (ప్రజాజ్యోతి):** జిల్లా పోలీస్ శాఖలో హోంగార్డ్ గా గత 25 సంవత్సరాలుగా విధులు నిర్వహించి పదవి విరమణ పొందుతున్న రాములు ను జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ పూలమాల వేసి శాలువలతో ఘనంగా సన్మానించారు.పోలీస్ ఉద్యోగ నిర్వహణలో అంకిత భావంతో పనిచేసి అందరి మన్ననలను పొందినారని శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా పోలీస్ విభాగంలో సుదీర్ఘకాంగా విధులు నిర్వహించి పదవీ విరమణ చేసిన సేవను మరువమని, పదవీవిరమణ చేసిన మీరు ఎలాంటి సమస్య వచ్చిన తమను సంప్రదించ వచ్చని అన్నారు. కుటుంబ సభ్యులతో అనందంగా వారి భావిజీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ భీమ్ రావు,ఆర్.ఐ కిరణ్ కుమార్, ఆర్ఎస్ఐ సుమన్ పాల్గొన్నారు.

## ధర్మపురి లో హిందూ వాహిని నూతన కమిటీ



**ధర్మపురి రూరల్ (మార్చి17) ప్రజా జ్యోతి:** సోమవారం రోజు ధర్మపురిలో హిందు వాహిని నూతన నగర కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కమిటీ లో కొత్తపెల్లి కిషన్,బొంగురాల రాజేష్, సిహెచ్ దేవేందర్, సోమిశెట్టి శివ సాయి, వేముల ఆదర్శ్, దినేష్ లను నూతన హిందూ వాహిని కార్యకర్తలుగా హిందూ వాహిని ప్రాంత సంపర్గా సహ ప్రముఖ్ వేముల సంతోష్ జగిత్యాల జిల్లా వారు ప్రకటించడం జరిగింది. ఈసందర్భంగా హిందూత్వం కోసం, హిందూ ఆలయాల పరిరక్షణ, హిందూ దర్మం కోసం తమ వంతుగా హిదువులలో ఐక్యత అలవర్చుతు హిందూత్వం సంబందించిన కార్యక్రమంల లో చురుకుగా పాల్గొని హిందూ వాహిని కమిటీ ఆదేశాల, నియమ నిబంధన లకు లోబడి పని చేయడం జరుగుతుంది అని వారు అన్నారు.

## శ్రీ లక్ష్మి నరసింహా స్వామివారి సన్నిధిలో నరసింహ శతక పద్య పఠనం

**ధర్మపురి రూరల్, మార్చి 17, ప్రజా జ్యోతి**: జగిత్యాల జిల్లాలోని ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహ స్వామివారి బ్రహ్మోత్సవాల సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా మొట్ట మొదటిసారిగా సోమవారం రోజున శేషప్ప కళావేదికపై "శేషప్ప పద్య వైభవం" వాట్సప్ సమూహ, భక్త బృందంచే ధర్మపురి శేషప్ప విరచితమైన నరసింహ శతకం పద్య పఠనం చేశారు ఈ కార్యక్రమానికి అవకాశం కల్పించిన దేవస్థానం కార్యనిర్వాహణాధికారి సంకటాల శ్రీనివాస్ కు ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ జక్కు రవిందర్ కుదేవస్థానం మాజీ చైర్మన్ సంగనభట్ల దినేష్ కు ఆలయ ధర్మకర్తలకు, శేషప్ప పద్య వైభవం గ్రూప్ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో భక్తులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.



## స్వస్తిశ్రీ విశ్వాసు నామ సంవత్సర పంచాంగమును ఆవిష్కరించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్



**జగిత్యాల టౌన్, మార్చి17, ప్రజాజ్యోతి:** జగిత్యాల బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో స్వస్తిశ్రీ విశ్వావసు నామ సంవత్సర శ్రీ భువనేశ్వరి పంచాంగం 2025–26 ను జగిత్యాల ఎమ్మెల్యే క్వార్టర్స్ లో ఆవిష్కరించిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా బ్రాహ్మణ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఇష్టంతో చదవాలి

- చొప్పదండి ఏయంసి చైర్మన్ కొత్తూరి మహేష్
- పదోతరగతి విద్యార్థులకు ప్యాడ్లు,పెన్నులు పంపిణీ





**కొడిమ్యాల,మార్చి17,(ప్రజాజ్యోతి):** మండలంలోని తెలంగాణ మోడల్ స్కూల్ పదవతరగతి విద్యార్థులకు చొప్పదండి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్ సోమవారం పరీక్ష ప్యాడ్లు,పెన్నులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు కృషి,పట్టుదలతో ఇష్టంగా చదివి పదో తరగతి పరీక్షల్లో ఉత్తమ మార్కులు సాధించాలని ఆకాంక్షించారు.పరీక్షల్లో విద్యార్థులు ఎటువంటి భయాందోళనకు గురికాకూడదన్నారు.క్రమం తప్పకుండా శ్రమిస్తే కష్టానికి తగ్గ ఫలితం లభిస్తుందని అన్నారు.భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరాడు.

# మైనర్ బాలిక పట్ల అసభ్యంగా ప్రవర్తించి లైంగికంగా వేధించిన కేసులో ఇద్దరు నిందితులకు 2 నెలల జైలు శిక్ష, ఒక్కొక్కరికి పదివేల రూపాయలు జరిమానా

**జగిత్యాల,మార్చి 17, (ప్రజాజ్యోతి ):** మెట్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధికి చెందిన పీట్ల సూరి (21) కొమిరి నరేష్ (20 ) అనే ఇద్దరు యువకులు ఓ మైనర్ బాలిక పట్ల అసభ్యంగా ప్రవర్తించి లైంగికంగా వేధించిన కేసులో నిందితులకు 2 నెలల జైలు శిక్ష , ఒక్కొక్కరికి పదివేల రూపాయలు జరిమానా విధిస్తూ జిల్లా జడ్జి శ్రీమతి నీలిమ తీర్పునిచ్చారు.